
RNI NO. APTEL/2006/18110

నిజామాబాద్





కామారెడ్డి

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

శనివారం 06 -12-2025

**పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం**

-రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

2లో

## జిల్లాలో క్రీడా సదుపాయాలను మరింత బలోపేతం చేస్తాం

### -అర్బన్ అంతర్ పాఠశాలల ముగింపు ఉత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

నిజామాబాద్ సిటీ, డిసెంబర్ 05 (ప్రజా గళం) : ఎంవి సుబ్బారావు స్మారకర్థం నిర్వహించిన నిజామాబాద్ అర్బన్ అంతర్ పాఠశాల క్రీడోత్సవాల మహోత్సవ ముగింపు సమావేశం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్య నారాయణ విజేతలైన క్రీడాకారులకు పతకాలు, ట్రోఫీలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"పాఠశాల దశలో క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయన్నారు. జిల్లాలో క్రీడా సదుపాయాలను మరింత బలోపేతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. చిన్నారుల్లోని ప్రతిభ దేశ భవిష్యత్తుకు పునాదులు " అని తెలిపారు.. గతంలో కలెక్టరేట్ గ్రౌండ్ ని కమర్షియల్ టైపులో మార్చాలని చాలా ప్రయత్నాలు జరిగాయని వాటిని అడ్డుకొని ఈరోజు



మైదానాన్ని ఇలా ఉంచడంలో నా కృషి ఎంతో ఉందన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో నిజామాబాద్ జిల్లాకు ఒక స్టేడియం ఖచ్చితంగా కావాలి అని అసెంబ్లీలో గళం వినిపిస్తానని వెల్లడించారు. భవిష్యత్తులో అర్బన్ పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయ అసోసియేషన్ ఎటువంటి కార్యక్రమాలను నిర్వహించిన వారికి నా ట్రస్ట్ తరఫున సహాయ సహకారలను అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు అజ్మత్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మీసాల ప్రశాంత్, ట్రెజరర్ గంగ మురళి, బీజేపీ నాయకులు,వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


### గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశంలో

## జిల్లా విద్యాశాఖదికారి చరవాణితో బిజీ

నిజామాబాద్ టౌన్, డిసెంబర్ 05 ( ప్రజాగళం ) ఒకవైపు జిల్లా కలెక్టర్ గ్రామ పంచాయతీ ఎన్నికల సన్నాహల్లో నిమగ్నం అయి అధికారులతో సమావేశాలు నిర్వహిస్తుండగా మరోవైపు జిల్లా విద్యాశాఖదికారి చరవాణి చూస్తూ వేదికపై కూర్చొని ఉండడం చర్చంశనియమైంది. బాధ్యతగా ఉండవలసిన అధికారి ఇలా ప్రవర్తించడం విడ్డురంగా ఉందని కిందిస్థాయి అధికారులు చర్చించుకుంటున్నారు.




## భక్తులకు కలశ ప్రసాదాల పంపిణీ....



నిజామాబాద్, డిసెంబర్ 04:నగర శివారు మల్లారంలో శ్రీశ్రీ దత్త నిర్మలాశ్రమాలయంలో 37వ శ్రీ దత్త జయంతి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. గత నెలా 28 నుంచి ఈ నెలా 5 వరకు ఆలయ వ్యవస్థపాకులు బ్రహ్మశ్రీ సాంబయ్య శాస్త్రీ గురువు ఆధ్వర్యంలో జరిగిన దత్తా జయంతి ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి భక్తులు పాల్గొన్నారు.ఆలయ వ్యవస్థపాకులు బ్రహ్మశ్రీశ్రీ సాంబయ్య శాస్త్రీ చే భక్తులకు శ్రీ దత్త జన్మ వృత్తాంత ప్రవచనం,గురు చరిత్ర గ్రంథ పునఃశ్చరణ వినిపించారు. శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో విశేష అభిషేకాలు, శ్రీ దత్త యజ్ఞం. యజ్ఞ పూర్ణాహుతి, శ్రీ దత్త డోలారోహణము అంగరంగ వైభవంగా జరిగాయి.

## పోచారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి బంధారి సుమ లత సంతోష్ ముమ్మర ప్రచారం.

### అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులు నాకు అందించాలి.



ఎడపల్లి,డిసెంబర్ 5: (ప్రజా గళం) ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది,గ్రామంలో సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థి బంధారి సుమలత సంతోష్ శుక్రవారం గ్రామస్తులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.సర్పంచ్ గా పోటీ చేస్తున్నా తనకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆమె కోరారు.తాను సర్పంచ్ గా పోటీ చేస్తున్న నాకు బ్యాట్ గుర్తు కేటాయించారని, ఓటర్లు బ్యాట్ గుర్తుకు ఓటు నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని,ఒక అవకాశం ఇవ్వాలని అభ్యర్థి సుమలత ఓటర్లను కోరారు.కుల మతాలకు అతీతంగా తాను సర్పంచ్ కు పోటీ చేస్తున్నానని అన్నారు.భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం నాకు కల్పించాలని,మీకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయా లన్నదే తన లక్ష్యం అని,తనకు అవకాశం ఇచ్చి సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆమె కోరారు.తన ఎన్నికల గుర్తు బ్యాట్ కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.సర్పంచ్ అభ్యర్థి బంధారి సుమలత సంతోష్ గ్రామస్తులు,కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు,గ్రామ పెద్దలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లిలో సర్పంచ్ అభ్యర్థి వినేష్ రెడ్డి విస్తృత ప్రచారం.

### నాకొక అవకాశం ఇవ్వండి,గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా,సర్పంచ్ అభ్యర్థి వినేష్ రెడ్డి స్పష్టం.

ఎడపల్లి,డిసెంబర్ 5: (ప్రజా గళం) ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది,గ్రామంలో సర్పంచ్ గా పోటీ చేస్తున్న అభ్యర్థి అంగపట్నం వినేష్ రెడ్డి శుక్రవారం గ్రామస్తులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.సర్పంచ్ గా పోటీ చేస్తున్నా తనకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వినేష్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గతంలో మా అమ్మ సర్పంచ్,ఎంపిటిసి పదవులు చేపట్టి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని అయన గుర్తు చేశారు.తాను సర్పంచ్ గా పోటీ చేస్తున్న నాకు ఉంగరం గుర్తు కేటాయించారని,ఓటర్లు ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఒక అవకాశం ఇవ్వాలని అయన కోరారు.కుల మతాలకు అతీతంగా తాను సర్పంచ్ కు పోటీ చేస్తున్నానని అన్నారు.భారీ మెజార్టీతో



గెలిపించా లని అయన ఓటర్లను కోరారు. ప్రజలకు సేవ చేయాల న్న తపన ఉందని, గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలన్నదే తన లక్ష్యం అని,తనకు అవకాశం ఇచ్చి సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అయన కోరారు.తన ఎన్నికల గుర్తు ఉంగరం కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.సర్పంచ్ అభ్యర్థి అంగపట్నం వినేష్ రెడ్డి గ్రామస్తులు, మద్దతుదారులతో, ముఖ్యంగా తన తల్లిదండ్రు లు అయిన అంగపట్నం నాగేశ్వారరావు ప్రమీలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వ హించారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు,గ్రామ పెద్దలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్




నిజామాబాద్, (ప్రజా గళం) , డిసెంబర్ 05 : గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు జీ.వీ.శ్యాంప్రసాద్ లాల్ నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా, పోచంపాడ్, వేల్పూర్, భీమ్గల్ మండలం జాగిర్యాల్, కమ్మర్పల్లి, మోర్తాడ్ గ్రామ పంచాయతీలను సందర్శించి, నామినేషన్ల స్వీకరణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. నిబంధనలకు అనుగుణంగా స్వీకరణ ప్రక్రియ జరుగుతోందా అని నిశిత పరిశీలన చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, హెల్ప్ డెస్క్ లను పరిశీలించారు. మండల స్థాయి ఎన్నికల నిర్వహణ అధికారులతో నామినేషన్ల స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్ల సన్నద్ధతపై చర్చించి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల మెటీరియల్ ను తనిఖీ చేశారు.టీ పోల్ యాప్ లో ఎన్నికల రిపోర్టులు అప్లోడ్ చేస్తున్న వైనాన్ని పరిశీలించారు. వేల్పూర్ లో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం పనితీరును తనిఖీ జరిపి, పలు సూచనలు చేశారు.అబ్జర్వర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## మనందరి లక్ష్యం టీబి ముక్తభారత్

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి రాజశ్రీ





నిజామాబాద్ వైద్య విభాగం డిసెంబర్ 5 (ప్రజా గళం) : టిబి ముక్త భారత్ కై ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఇదే మన ముందున్న లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి రాజశ్రీ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని క్షయ విభాగంలో జరుగుతున్న కార్యక్రమాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి రాజశ్రీ డి ఎం హెచ్ ఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ, ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని, టిబి కి గురైన రోగులందరికీ ఉచిత మందులు, నాణ్యమైన సేవలు అందించాలని టిబి ఉద్యోగులకు సూచించారు. అనుమానిత టీబి కేసుల వద్ద నుండి స్పూటం(తెమడా) కలెక్షన్ చేసి పరీక్ష కేంద్రానికి పంపాలని తెలియజేశారు. గ్రామస్థాయిలో టీబీ క్యాంప్ లను ఏర్పాటు చేసుకుని మొబైల్ ఎక్సరే ద్వారా వ్యాధికి గురైన వారిని వెంటనే గుర్తించి వారికి ట్రీట్మెంట్ ఇప్పించాలని తెలిపారు. అందరూ అంకిత భావంతో పని చేసి టీబీ ముక్త భారత్ కై పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డీటీసీఓ డాక్టర్ దేవినాగేశ్వరి, డాక్టర్ అవంతి, లక్ష్మణ్,నరేష్, రవిగౌడ్, క్షయ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## నక్కలగుట్ట తాండ లో సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఏకాగ్రీవం

### - శుభాకాంక్షలు తెలిపిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్, (ప్రజా గళం) :, డిసెంబర్ 05: నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం నక్కల గుట్ట తండా గ్రామ పంచాయతీ లో లకావత్ దేవి సింగ్ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నక్కలగుట్ట తండా గ్రామ పంచాయతీలో సర్పంచ్ , ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఏకగ్రీవ ఎన్నుకోవడం చాలా సంతోషకరమని, ఏకగ్రీవమైన సర్పంచ్ వార్డ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు. నక్కల గుట్ట తండా తో పాటు మూడు తండాలు ఐక్యంగా ఉండి ఏకాగ్రీవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి హామీ ఇచ్చారు. ఏకగ్రీవం లకవత్ దేవి సింగ్ -సర్పంచ్ అంగోత్ సురేందర్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు: శ్రీనివాస్,చాంగు భాయి,లలితా బాయి రవి, సావిత్రిచాంగు బిల్లా లకావత్. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కంచెటి గంగాధర్,గ్రామ పెద్దలు చందర్ నాయక్,రమేష్ నాయక్, నారాయణ మునిరామ్, రవి నాయక్ సుదర్శన్ మోబి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
శనివారం
06 -12-2025

# నామినేషన్ వేసిన లచ్చు నాయక్



చౌటుప్పల్, ( ప్రజాగళం ప్రతినిధి ) , డిసెంబర్ 05 : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు మూడవ విడత ఈ నెల 17వ తేదీన జరగనుండగా వాటికి సంబంధించిన నామినేషన్లను వేయడానికి శుక్రవారం చివరి రోజు కావడంతో ఎనగంటి తండా సర్పంచ్ గా కాంగ్రెస్ బలపరిచిన పానుగోతు లచ్చు నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, చౌటుప్పల్ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, బత్తుల విప్లవ కుమార్, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కారంటోతు శంకర్ నాయక్, నీలు నాయక్,నన్ను నాయక్, గునియా నాయక్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం

## -రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్, డిసెంబర్ 05 ( ప్రజాగళం ప్రతినిధి ) గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. తొలి విడతగా బోధన్ డివిజన్ లోని మండలాలలో ఈ నెల 11న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో, ఆ డివిజన్ కు చెందిన ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు బోధన్ పట్టణంలోని లయన్స్ భవన్ సమావేశ మందిరంలో శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సమయ పాలనను పకాగా పాటిస్తూ, అప్రమత్తతో ఎన్నికలు నిర్వహిస్తే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, పోలింగ్ మెటీరియల్ ను జాగ్రత్తగా ఒకటికి రెండుసార్లు సరి చూసుకోవాలని, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్ల విషయంలో ప్రత్యేక జాగరూ కతతో వ్యవహరించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల ఆర్.ఓలు తమ బృందంలోని ఎన్ని కల సిబ్బంది అందరికీ నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. అప్పుడే ఎక్కడ కూడా తప్పిదాలకు తావు లేకుండా సజావుగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయగల్గుతారని అన్నారు. ఉప సర్పంచ్ ఎన్నిక సందర్భంగా తగినంత కోరం ఉందా లేదా అన్నది పరిశీలించు కోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకొని సదుపా యాలను పరిశీలించుకోవాలని, ఓటింగ్ కంపార్ట్ మెంట్, సిటింగ్ ఏర్పాట్లు తదితర వాటిని నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలన్నారు. శిక్షణా తరగతులలో సూచించిన అంశాలను ఆకళింపు చేసుకుని, విధిగా పాటించాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. బ్యాలెట్ పత్రాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులతో పాటు "నోటా" సింబల్ ను కూడా తప్పనిసరిగా సరిచూసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా సజావుగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించి, జిల్లాకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. శిక్షణ తరగతుల్లో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఏ.సీ.పీ రామారావు, డీ.ఎల్.పీ.ఓ, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.

# సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్



నిజామాబాద్,ప్రజాగళం ప్రతినిధి, డిసెంబర్ 05: సాయుధ దళాల పతాక దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి చేపట్టిన ర్యాలీని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మాజీ సైనికులు, సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఉద్దేశించిన సహాయ నిధికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్.సీ.సీ క్యాడెట్లు, ఆర్మీ అధికారులు, సిబ్బంది జిల్లా పాలనాధికారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, గౌరవ వందనం సమర్పించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో పాటు కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు సైనిక సంక్షేమ నిధికి తమవంతుగా విరాళాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం సాయుధ దళాలకు చెందిన సైనికులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ, రేయింబవళ్లు శ్రమిస్తున్నారని అన్నారు. వారి కృషి వల్లే మనమంతా ప్రశాంత వాతావరణంలో దైనందిన జీవనాలు వెళ్లదీస్తున్నామని అన్నారు. సైనికుల త్యాగాలను ప్రతి పౌరుడు గుర్తిస్తూ, వారి పట్ల, వారి సేవల పట్ల గౌరవభావంతో మెలగాలని, సాయుధ దళాలకు మద్దతుగా నిలువాలని పిలుపునిచ్చారు. వారి గౌరవార్థం ప్రతి ఏటా జరిపే సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని వచ్చే ఏడాది నుంచి మరింత అట్టహాసంగా నిర్వహించాలని, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ అధికారి రవీందర్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# బర్దిపూర్ గ్రామ బిఆర్ఎస్ నేతల భారీగా కాంగ్రెస్ చేరిక



నిజామాబాద్ రూరల్,( ప్రజాగళం ప్రతినిధి ) , డిసెంబర్ 05 :నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం డిచ్ పల్లి మండలం బర్దిపూర్ గ్రామంలో రాజకీయ వేడి పెరిగింది. బిఆర్ఎస్, కీలక నాయకులు సహా 50 మంది ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో చేరి గ్రామ రాజకీయాల్లో మార్పు తెచ్చారు. నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయం లోశుక్రవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి కండువా కప్పి వారిని ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ"కాంగ్రెస్ పేదల పార్టీ. అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, నాయకులు మా వైపు ఆకర్షితుల వుతున్నారు"అని అన్నారు. ఎస్టిలకు అన్ని సౌకర్యాలు, రిజర్వేషన్లు కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అనిఅన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత రేషన్ కార్డు, ఉచిత సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతు బీమా, రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలే కాంగ్రెస్ బలోపేతానికి కారణమని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు కమిషన్ల రాజకీయాలు చేసి ప్రజలకు న్యాయం చేయలేదని విమర్శించిన ఎమ్మెల్యే, రాబోయే బర్దిపూర్ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమక్షంలో, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి నేతృత్వంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిరికొండ సుభాష్ రెడ్డి, మన్నె గోపాల్,బాల్ రెడ్డి, కానుకరాజు, గంగారెడ్డి,తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.కార్యక్రమంలో నారాయణ రెడ్డి,భాగరెడ్డి, రాంరెడ్డి,జితేందర్ నిరడి దాస్, నర్సయ్య, దేవరాజ్, దండు సందీప్, రవి, సురేష్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లపై భారీ శుభవార్త



హైదరాబాద్, ( ప్రజాగళం ప్రతినిధి ) డిసెంబర్ 05:తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారు. దశలవారీగా రేవంత్ సర్కార్ ఇళ్లను మంజూరు చేయడంతో పాటు విడతల వారీగా లబ్ధిదారుల అకౌంట్లలో నిధులు జమ చేస్తోంది. దీంతో పాటు ఇల్లుకు తక్కువ ధరలో ఇసుక, ఇటుక వంటివి అందించేలా ఏర్పాట్లు చేస్తోంది. ఇటీవల పూర్తైన కొన్ని ఇళ్లకు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవం కూడా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలమంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు పెట్టుకోగా.. ముందుగా ఇల్లు లేని పేదలకు ప్రాధాన్యత ఇస్తోంది. దీంతో మిగతావారు తమకు ఎప్పుడు మంజురు అవుతుందా? అని ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం కీలక ప్రకటన చేశారు. శుక్రవారం సచివాలయంలో పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూసేవారికి శుభవార్త అందించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభమవుతుందని తెలిపారు.

# కారు టైర్లలో కట్టల కట్టల డబ్బు.. రూ.4 కోట్లు సీజ్..



హైదరాబాద్, ( ప్రజాగళం ప్రతినిధి ) , డిసెంబర్ 05: సికింద్రాబాద్ లో పుష్ప సినిమా తరహాలో హవాలా డబ్బు తరలిస్తున్న ముఠా గుట్టు రట్టు చేశారు పోలీసులు. కారును 15 కిలోమీటర్లు ఛేజ్ చేసి మరీ ముఠాను పట్టుకున్నారు బోయిన్ పల్లి పోలీసులు. ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు.కారుని సీజ్ చేశారు. కారు డిక్కీ, టైర్లు, బానెట్,సీట్లలో కరెన్సీ కట్టలు బయటప డ్డాయి. మొత్తం4కోట్ల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై ఏడాదిగా నిఘా ఉంచిన పోలీసులుపకడ్బందీగా పట్టుకున్నారు.'కారులో రూ.4 కోట్ల నగదు లభ్యమైంది. కారు టైరు, సీట్ల కింద కరెన్సీ నోట్లు దాచారు. మొత్తం 4 కోట్ల రూపాయల డబ్బును తరలిస్తున్నారు. ముఠాను అదుపులోకి తీసుకున్నాం. వీరిపై ఏడాదిగా నిఘా ఉంచి పట్టుకున్నాం' అని బోయిన్‌పల్లి క్రైమ్ పోలీసులు తెలిపారు. గతేడాది బోయిన్ పల్లి పీఎస్ లో చీటింగ్ కేసు నమోదైంది. 50 లక్షలు క్యాష్ ఇస్తే 10 లక్షలు కలిపి మొత్తం 60 లక్షలు RTGS చేస్తామని నమ్మించారు. బాధితుడి నుంచి 50 లక్షలు తీసుకొని తిరిగి డబ్బు చెల్లించకుండా మోసం చేశారు. ఆ కేసులో నిందితుడిపై నిఘా పెట్టాము. హైదరాబాద్ వస్తున్నట్టు గుర్తించి వెంబడించాము. శామీర్ పేట్ ORR నుంచి మహబూబ్ నగర వరకు నిందితులను చేజ్ చేశాము.మహబూబ్ నగర్ జిల్లా అడక్కల్ పోలీసుల సాయంతో అక్కడే పట్టుకున్నాం. వారి వద్ద కారులో భారీగా డబ్బు గుర్తించాం. అది హవాలా డబ్బుగా తేల్చాం. కారులో అక్రమంగా తరలిస్తున్న రూ. 4.05 కోట్ల డబ్బును స్వాధీనం చేసుకున్నాం. ఈ డబ్బును నిందితులు గుజరాత్ నుంచి హైదరాబాద్ మీదుగా బెంగళూరుకు తరలిస్తున్నట్లు గుర్తించాం. ఇద్దరు నిందితులు ప్రకాశ్ ప్రజాపతి (30), ప్రజ్ఞేష్ కీర్తిభాయ్ ప్రజాపతి(28)లను అరెస్ట్ చేశాం" అని నార్త్ జోన్ డీసీపీ రేష్మి పెరుమాళ్ తెలిపారు.

# వార్డు సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించిన - 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ విజయ అగర్వాల్



ఆర్మూరు ప్రతినిది( ప్రజాగళం ప్రతినిధి ) డిసెంబర్ 05: ఆర్మూర్ 19వ వార్డు ఎన్టీఆర్ కాలనీ ప్రీమియర్ బార్ పక్కన ఆర్టీసీ వారు నిర్మించ తలపెట్టిన కాంపౌండ్ వాల్ ను కాలనీ వాసులందరు కలిసి పూడ్చడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ విజయ్ అగర్వాల్ బ్లేడ్ ట్రాక్టర్ తెప్పించి సహాయ సహకారాలు అందించారు. కాలనీ వాసులు విజయ్ అగర్వాల్ కి కృత్ఞతలు తెలిపారు.ఇదే విషయమై ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి ని 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ విజయ్ అగర్వాల్ తో కాలని వాసులతో మర్యాదపూర్వకంగా కలిసి సమస్య గురించి విన్నవించడం జరిగింది వినయ్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఆర్టీసీ ఆర్ఎం కి ఫోన్ ద్వారా సమస్యని చెప్పడంతో వారు సమస్యని త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు సమస్య విన్న వెంటనే స్పందించినందుకు %చీ=% కాలని వాసులు 19వ వార్డు ఇంచార్జ్ విజయ్ అగర్వాల్ కి ముఖ్యంగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

# నామినేషన్ ప్రక్రియలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా లో గ్రామ పంచాయితీ ఎన్నికలు ఫేజ్-3 లో భాగంగా చౌటుప్పల్ మండలం పంతంగి క్లస్టర్ పరిధిలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు జిల్లా కలెక్టర్ హనుమంత రావు. నామినేషన్లు దాఖలు చేయడానికి శుక్రవారం చివరి రోజు కావడంతో ఎక్కువ మంది అభ్యర్థులు నామినేషన్ వేయడానికి క్యూలో ఉన్నారు కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోని, నామినేషన్ పత్రాలను పరిశీలించి స్వీకరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ చేయడానికి వచ్చిన లైన్ లో నిలబడి ఉన్నావారు అందరికీ లాస్ట్ నుండి ఫస్ట్ కి నెంబర్ ల వారీగా టోకెన్ లు ఇచ్చి ఎంత సమయం అయినా చివరి అభ్యర్థి వరకు నామినేషన్ లు తీసుకోవాలి తెలిపారు.పోలీస్ వారు కూడా సాయంత్రం 5 గంటల తర్వాత గ్రామ పంచాయతీ కార్యాలయం చుట్టూ బారికేడ్లు పెట్టి లోనికి ఎవరు రాకుండా బందోబస్తు చేయాలి చెప్పారు.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
శనివారం
06 -12-2025

# తెలంగాణలో మహిళా సంఘాలకు గుడ్ న్యూస్



( ప్రజాగళం ప్రతినిధి ) డిసెంబర్ 05:వరంగల్ జిల్లా పర్యటన తనకు ప్రతిసారి కొత్త స్ఫూర్తిని ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గడీలలో ఉన్న నాయకుల కరెంట్ పీకేశామన్నారు. 24 గంటల ఉచిత కరెంట్ పేటెంట్ రైట్స్ కాంగ్రెస్ పార్టీదే అని సీఎం రేవంత్ తేల్చి చెప్పారు. దేశంలోనే అత్యధికంగా వరి సాగు చేస్తున్న చరిత్ర తెలంగాణ రాష్ట్రానిది అని వ్యాఖ్యనించారు. కోటి 56 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేసిన ఘనత తెలంగాణది అని తెలిపారు. రాష్ట్రంలో కోటి 10 లక్షల రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు.. కానీ ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి."పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఏ ఊళ్ళో ఇళ్లుకట్టించారో చూపాలి.. నేనే వస్తా.. నర్సం పేటకు మరో 3వేల 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు.ఎడ్యుకేషన్,ఇరిగేషన్, కమ్యూని కేషన్ అనే నెత్రహూ పాలసీని వేము అమలు చేస్తున్నాం.వరంగల్ కు ఎయిర్ పోర్టు తీసుకొ స్తున్నాం. కేసీఆర్ ఒక్కరోజైనా వరంగల్ ఎయిర్ పోర్టు గురించి ఆలోచించారావిదేశాల్లో చదువు కున్నామని పొడుగు పొడుగు మాటలు చెప్పే వాళ్లకు తెలంగాణలో రెండవ ఎయిర్ పోర్టు తేవాలని సోయి ఎందుకు లేదు ఈ నెలాఖరు లోపు మామునూరు ఎయిర్ పోర్టు భూసేకరణ పూర్తవుతుంది. మార్చి 31లోపు వరంగల్ ఎయిర్ పోర్టు పనులు ప్రారంభిస్తాం. తెలం గాణ ఆడపడుచులు తయారు చేసే ఉత్పత్తులు ఆన్ లైన్ లో కొనుక్కునే పరిస్థితి రాబోతుంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# మూడో విడత చివరి రోజు పోటాపోటీగా నామినేషన్లు

## - పూజలు, ర్యాలీలతో పెద్ద ఎత్తున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు

యాదాద్రి భువనగిరి ప్రజాగళం : చౌటుప్పల్ మండలంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు మూడవ విడత ఈ నెల 17వ తేదీన జరగనుండగా వాటికి సంబంధించిన నామినే షన్లను వేయడానికి శుక్రవారం చివరి రోజు కావడంతో స్వతంత్ర అభ్యర్థులుగా కూడా పెద్ద ఎత్తున సర్పంచ్ స్థానాలకు వార్డు మెంబర్స్ స్థానాలకు పోటీపడి తమ తమ నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్ల దాఖలుకు సాయంత్రం ఐదు గంటల వరకే సమయం నిర్ణయించినప్పటికీ నామినేషన్లు వేయడానికి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలకు పెద్ద ఎత్తున అభ్యర్థులు తరలి రావడంతో సర్పంచ్ అభ్యర్థులకు,వార్డు మెంబర్స్ అభ్యర్థులకు టోకెన్లు జారీ చేశారు.నామినేషన్ల మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 36 మంది, రెండవ రోజు 22 మంది తమ తమ నామినేషన్లు దాఖలు చేయగా చివరి రోజు అభ్యర్థులు పెద్ద ఎత్తున నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. నామినేషన్ల దాఖలు కు ఇచ్చిన గడువు ఐదు గంటలవరకు సగం మంది కూడా నామినేషన్లు దాఖలు చేయకపోవడంతో ముందుగా ఇచ్చిన టోకెన్ నెంబర్ల వారిగా అభ్యర్థులను పిలిచి అధికారులు నామినేషన్లను స్వీకరిస్తున్నారు. నామినేషన్ లు అందరివి స్వీకరించడానికి రాత్రి సుమారు 10 గంటలు దాటవచ్చునని అధికారులు తెలిపారు.కాగా చివరి రోజు అల్లాపురం గ్రామ సర్పంచ్ గా తాజా మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి భార్య కొలను శిల్పా శ్రీనివాస్ రెడ్డి స్వతంత్రఅభ్యర్థిగా, ఎనగం టి తండా సర్పంచ్ గా కాంగ్రెస్ బలపరిచిన పానుగోతు లచ్చు నాయక్ తదితరులు డి నాగారం సెక్టార్ కేంద్రంలో తమ నామినే షన్లను దాఖలు చేశారు. కొయ్యలగూడెం సర్పంచిగా కాంగ్రెస్ బలపరిచిన గంజి వనజా కృష్ణ స్థానిక సెక్టార్ కేంద్రంలో తమ నామినేషన్ ను దాఖలు చేశారు. అదేవిధంగా ఆరేగూడెం గ్రామ సర్పంచిగా బిజెపి బలపరిచిన మునుగాల స్వప్న మహిపాల్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నెపల్లి ధనలక్ష్మి వెంకట్ రెడ్డి లు వేరువేరుగా పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివెళ్లి పంతంగి సెక్టార్ కేంద్రంలో తమ తమ నామినేషన్ లను దాఖలు చేశారు.

# అభివృద్ధి చేసి చూపిస్తా ఆశీర్వదించండి

## - ఎస్ లింగోటం కాంగ్రెస్ పార్టీహా సర్పంచ్ అభ్యర్థి భీమిడి ప్రదీప్ జీ



చౌటుప్పల్, ( ప్రజాగళం ప్రతినిధి ), డిసెంబర్ 05 : గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే ప్రజల నమ్మకాన్ని వమ్ము చెయకుండా గ్రామంలో బాధ్యతాయుతమైన పాలన అందిస్తానని, గ్రామా భివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని స్వాములవారి లింగోటం కాంగ్రెస్ పార్టీహా సర్పంచ్ అభ్యర్థి భీమిడి ప్రదీప్ జీ అన్నారు. శుక్రవారం స్వాములవారి లింగోటం కాంగ్రెస్ పార్టీహా సర్పంచ్ అభ్యర్థిగా భీమిడి ప్రదీప్ జీ నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం పేరిట గ్రామ పంచాయతీలను అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిందని విమర్శిం చారు. ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ పని చేస్తుందని చెప్పారు .

రాష్ట్ర అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని, అలాంటి గ్రామాలలో ఆశతో ఉన్నవారికి అధికారం ఇస్తే దోచుకుంటారు. ఆలోచనతో ఉన్న వారికి అధికారం ఇస్తే అభి వృద్ధి చేసి చూపిస్తారని అన్నారు. గ్రామాభివృద్ధి కి ఎస్ లింగోటం గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అన్ని రంగాల్లో ముం దుండి మీ సమస్యలే నా సమస్యలుగా భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని అన్నారు.అధికారం ఉన్న లేకున్నా గ్రామంలోని పేద ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకు న్నానని, పేద ప్రజల పిల్లల విద్యకు తన సొంత ఖర్చులతో సహకరించానని తెలిపారు. ప్రజలు నాపై విశ్వాసంతో నన్ను ఆశీర్వదిస్తే గ్రామం లోని అన్ని రంగాల వర్గాల వారికి అనుకూలం గా సేవలందిస్తానని కుల మత జాతి విభేదాలు లేకుండా పనిచేస్తానని,అందరిని సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరిని ఆత్మగౌరవంతో సమాజ సేవ చేయడానికి ముందుకు వచ్చను మీరందరూ పెద్ద మనసు చేసుకొని సర్పంచ్ గా గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు చేయిస్తాను, రాజకీయంగా, ఆర్థికంగా,సమాజ సేవకు ముందుండి సేవ చేయడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిస్వార్థ రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్థమైన సేవలను అందించడంలో ముందు ఉంటానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గ్రామస్తులను కోరారు. అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గెలిపించండి..మరింత అభివృద్ధి చేస్తా

## - మాచర్ల ప్రమీల సంతోష్ కుమార్



చౌటుప్పల్, డిసెంబర్ 05 : శుక్రవారం యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలంలోని కోయ్యలగూడెం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మాచర్ల ప్రమీల సంతోష్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలోచనతో ఉన్న తనికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాననీ,గ్రామాభివృద్ధి ఉద్దేశంతో ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అన్ని రంగాల్లో ముందుండి మీ సమస్యలే నా సమస్యలుగా భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని, అన్ని రంగాల వర్గాల వారికి అనుకూలంగా సేవలందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర్వి నరసింహగౌడ్, మాజీ కౌన్సిలర్ కొయ్యడి సైదులు గౌడ్, కోయ్యలగూడెం ఎన్నికల ఇన్చార్జిలు కానుగుల వెంకటయ్య, సామకూర యాదయ్య, గోశీక రవి, గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రగుంట వెంకటేష్, కొలను మధుసూదన్, గుర్రం మోహన్ రెడ్డి, ఎర్రకుంట నరసింహ, గుర్రం సత్తిరెడ్డి, గుర్రం రాఘవేంద్ర, పొట్టబత్తిని పురుషోత్తం, గడ్డం అశోక్, బొడ్డు కృష్ణ, రాసాల నరసింహ యాదవ్, ఎర్రగుంట శంకర్, ఏళ్ల శ్రీను, ఊదరి యాదయ్య, ఎర్రగుంట స్వామి, కొయ్యడి బాలరాజ్, ఇప్ప పండరీకం, ముషం వెంకటేశం,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాంగ్ రూట్‌లో వచ్చి మరీ.. మహిళా కానిస్టేబుల్‌పై బైక్ రైడర్

జవాహర్‌నగర్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు చెందిన మహిళా కానిస్టేబుల్ గురువారం విధుల్లో ఉండగా ఓ బైక్ రైడర్ వింతగా ప్రవర్తించాడు. ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న సమయంలో ఆ వ్యక్తి రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేశాడు. రాంగ్ రూట్‌లో వచ్చి కానిస్టేబుల్‌తో వాగ్వాదానికి దిగాడు.



తనపై ముందే చలాన్ వేసిందని ఆగ్రహంతో ఉన్న ఆ వ్యక్తి, ఆమెను "నా సంపాదన అంతా మీకే ఇవ్వాలా" అంటూ మహిళా కానిస్టేబుల్‌పై చేయి చేసుకున్నాడు. కానిస్టేబుల్ పరిస్థితిని శాంతింపజేయడానికి ప్రయత్నించగా, రైడర్ ఆమె చేతిలో ఉన్న మొబైల్ ఫోన్, వీఎచ్ఎఫ్ సెట్స్‌ను లాక్కొని నేలకేసి కొట్టేశాడు. దీంతో అవి దెబ్బతిన్నాయి. అంతే కాదు, సదురు వ్యక్తి తన చేతిని మడిచాడని కానిస్టేబుల్ ఆరోపించింది. బాధితురాలు వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చింది. దీంతో విధుల్లో యూనిఫాం ధరించిన అధికారిపై దాడి చేసినందుకు కీసర పోలీసులు అతనిపై కేసు నమోదు చేశారు. మరో వైపు హైదరాబాద్ వెస్ట్ జోన్ లో మహిళలను వేధించందం, పబ్లిక్‌లో మద్యం సేవించడం, ప్రజా శాంతిభద్ర తకు భంగం వంటి కేసుల్లో అరెస్టు చేసిన 22 మందికి కోర్టు ప్రత్యేకంగా శిక్ష విధించింది. గురువారం కోర్టు ఆదేశాల మేరకు వారిని ఎర్రగడ్డ ఆసుపత్రిలో కమ్యూనిటీసర్వీస్ చేయి ంచేందుకు పంపారు పోలీసులు. నగరంలో మహిళల వేధింపులను అరికట్టడం, రోడ్లపై మద్యం సేవించడం, పబ్లిక్ న్యూసెన్స్, వీధి నేరాలను తగ్గించేందుకు పోలీసులు ప్రత్యేక దళాలను రంగంలోకి దించారు. ఈ చర్యల భాగంగానే పలువురిని అదుపులోకి తీసుకుని కోర్టు ముందు హాజరుపరిచారని చెప్పారు.

# మన హైదరాబాద్‌లో ఆసియాలోనే అతి పెద్ద బస్ స్టేషన్



హైదరాబాద్, ప్రజాగళం, డిసెంబర్ 05: ఆసియాలోనే అతిపెద్ద బస్ స్టేషన్‌ను నిర్మించేందుకు ఆర్టీసీ అధికారులు స్థల సమీకరణ పనుల్లో ఉన్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్)దేశంలోని అతి పెద్ద బస్ స్టేషన్లలో ఒకటి.ఆసియాలోనే అతిపెద్ద బస్ టెర్మినల్ (సుమారు 36 ఎకరాల విస్తీర్ణం) చెన్నై లోని కోయంబేడులో ఉంది. హైదరాబాద్‌లో నిర్మించే బస్ స్టేషన్ టెర్మినల్ మరింత పెద్దగా ఉంటుంది.ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందడంతో పాటు ఉద్యోగావ కాశాలలూ పెరగనున్నాయి. తెలంగాణలో మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో బస్సులు కిక్కిరిసిపోయి కనపడుతున్నాయి. ఉచిత టికెట్ ఇస్తుండడంతో మహిళలు బస్సు సౌకర్యాన్ని బాగా వాడుకుంటున్నారు. గతంలో బస్సుల్లో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయించే వారు.ఇప్పుడుఅది 40 శాతానికి పెరిగింది. మహిళా ప్రయాణికుడు విపరీతంగా పెరిగి పోవడంతో పురుషులు బస్సులు ఎక్కేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో 721 సర్వీసులను పెంచారు. పురుషుల కోసం 270 మెట్రో డీలక్స్ బస్సులు ప్రారంభించారు. మహాలక్ష్మి పథకం కింద వీటిల్లో మహిళలు ప్రయాణించలేరు. మరోవైపు, తెలంగాణలో సుమారు 2,800 ఎలక్ట్రిక్ బస్సులను త్వరలోనే ఆర్టీసీ ప్రవేశపెట్టనుంది. ఇందుకుగానూ హైదరాబాద్ ఓఆర్ఆర్ చుట్టూ బస్ డిపోల ఏర్పాటు చేయనున్నారు. శివారు ప్రాంతాల్లో నూతనంగా 10 డిపోలను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ భావిస్తున్నట్లు సమాచారం.

# కీలక నిర్ణయం.. చిన్నారులకు ప్రతిరోజు ఒక పల్లీ చిక్కీ

ప్రజాగళం డిసెంబర్ 05: తెలంగాణలోని అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలకు ప్రభుత్వం మరింత పోషకాహారం అందించేందుకు చర్యలు తీసుకుంటోంది. బెల్లంతో తయారు చేసే పల్లీ చిక్కీలను పిల్లలను ఇవ్వడానికి సిద్ధమవుతోంది.శిశు సంక్షేమశాఖ సమక్షంలో పోషకాహార నిపుణులతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఇటీవల ఓ సమావేశం జరిగింది. పిల్లల్లో పోషకాహార లోపాలను తగ్గించడంపై వారు చర్చలు జరిపారు. పల్లీలు, బెల్లం, నువ్వులు, ఇతర పలు పదార్థాలు చిన్నారుల ఎదుగుదలలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆ సమావేశంలో నిపుణులు చెప్పారు. అలాగే, 2047 నాటికి పిల్లల్లో పోషకాహార లోపాలను పూర్తిగా తగ్గించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడం, అంగన్‌వాడీ కేంద్రాల్లో హాజరు శాతాన్ని పెంచడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని పల్లీ చిక్కీలను అందించాలని నిర్ణయించారు. అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలకు ప్రతిరోజు ఒక పల్లీ చిక్కీ ఇవ్వాలని సర్కారుకు శిశు సంక్షేమశాఖ ప్రతిపాదనలు చేసింది. సర్కారు ఆమోదముద్ర వేశాక పిల్లలకు అవి అందుతాయి.